# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

# పరిపూర్ణ విశ్వాసము/ఆత్మస్థైర్యము

## *confidence*

By Joyce Morris (జాయిసీ మోరిస్) 12/03/00

దేవుడు నా హృదయములో ఉంచిన ప్రాముఖ్యమైన మాటను ఈ రోజు మనం తీసుకోబోతున్నాము. ఈ మాటను మనమందరము వినవలసి ఉంది. ఎందుకనగా మనమందరము క్రీస్తులో జయము పొందుటకు లేదా జయశీలురవుగా ఉండుటకు పిలువబడితిమి. మీలో కొంతమంది జయశీలుడు అనగా ఏమిటి అని అడగవచ్చు. ఎవరయితే వారి జీవితాలలో జయశీలుడైనటువంటి క్రీస్తు నివసిస్తున్నాడని గ్రహించ గలుగుతారో వారే జయశీలురు. క్రీస్తు అన్ని విషయాలలోను జయము పొందియున్నాడని వారు అర్థం చేసుకున్నారు కాబట్టి అదే విధమయిన అధికారాన్ని వారు కలిగియుంటారు. ఎవరైతే వారి జీవిత మార్గాలలో ఎదురయ్యే ప్రతీ ఆటంకమును జయించి, నిలువ బడటం నేర్చుకుంటారో వారే జయశీలురుగా ఉంటారు. వీరు క్రీస్తు ద్వారా మరణమును జయిస్తారు. వారు అనుభవించిన శ్రమలను బట్టి విధేయతను నేర్చుకుంటారు. అంతేకాకుండా వారి జీవితంలో ఉన్న గర్వాన్ని, శారీరక కోరికలను జయించడం నేర్చుకుంటారు. వారికెదురయ్యే పరిస్థితులను, లోకమును జయించి వాటికి పైగా వారు నిలువబడతారు. సింపుల్‌గా చెప్పవలెనంటే వారిని జయించాలని ప్రయత్నంచేస్తున్న వాటినన్నిటిని క్రీస్తు ద్వారా జయించి అంతము వరకు సహించినవాడే జయశీలుడు.

క్రీస్తు నీలో ఉన్నాడని ఆయన జయశీలుడని నీవు యెరిగి ఆయనతో నీకు ఉండవలసిన సంబంధాన్ని నీవు కలిగియుంటే, గతంలో నీమీద జయముపొందిన ప్రతీ దానిమీద నీవు జయము పొందగలవు. జయశీలుడైన క్రీస్తుతో నీవు ఐఖ్యమై యున్నప్పుడు నీ జీవితంలోని ప్రతీ ఆటంకమును నీవు జయించగలవు. పాపమును, అవమానమును, అవిశ్వాసమును, భయమును, మరియు విసుగుదలను నీవు జయిస్తావు. విచారము, నిరాశ, శరీరఆశ మరియు లోకమును నీవు జయిస్తావు. ఇది క్రీస్తు ద్వారా మాత్రమే జరుగుతుంది. దానికొరకే ఆయన నిన్ను పిలిచాడు.

మనలో ఏవ్వరూ కూడా ఇంకా ఆ స్థితికి వెళ్ళలేదు, ఎల్లప్పుడు దీనిలో నడువలేకపోతున్నాము. అయినప్పటికి ఎల్లప్పుడు ఈ నమ్మకము లేదా ఆత్మస్థైర్యము అనే రాజ్యములో నడుస్తారో వారు జయశీలురుగా ఉంటారు.

దేవుని వాక్యము యెడల , ఆయన వాగ్ధానాల యెడల నిశ్చయత, నిరీక్షణ నీవు కలిగి యున్నప్పుడు, నీలో అవిశ్వాసమునకు చోటు ఉండదు. నీవు గొప్ప ఆత్మస్థైర్యము కలిగియుంటావు. నీ జీవితంలో ఏమి జరుగుతున్నప్పటికి నీకు పరవాలేదు, నీవు దేవునియెడల విశ్వాసము కలిగియున్నప్పుడు అంతా సజావుగా సాగిపోతుంది(చింతలు ఉండవు).

దేవుడు నా హృదయంలో ఉంచిన విషయాన్ని ఈ రోజు నేను మీతో పంచుకోవటానికి ఇష్టపడుతున్నాను. ఎందుకనగా ఆత్మస్థైర్యము అనేది దేవుని రాజ్యములో చాలా అవసరమై యున్నది. ఈ ఆత్మస్థైర్యమును మనము తప్పకుండా ఎల్లవేళల కొంతవరకు ఉపయోగిస్తూ ఉంటాము. అయితే ఇంతకుముందు కంటే ఇప్పుడు ఎక్కువగా ఇది మనకు

అవసరమై ఉన్నది.

వెబ్‌స్టర్ డిక్షనరీలో **కాన్ఫిడెన్స్** అనే మాటకు అర్ధం చూచినప్పుడు " confide" అని ఉంటుంది. దీని అర్ధము **నమ్మిట** ( నమ్మకము అనే అర్ధము కూడా వస్తుంది. **నమ్మకము,నీతి, గౌప్రతనము, న్యాయబుద్ధి మీద ఆనుకొని యుండుట, సత్యవాదిత్వము, న్యాయము, ధర్మము, స్నేహము లేదా వేరొక వ్యక్తి యెడల అధిక ప్రాముఖ్యత కలిగి యుండుట)**. విశ్వాసము( దీని అర్ధము **ఇతరులు చెప్పిన సత్యాన్ని మరేవిధమైన రుజువు కోరకుండా నమ్మతించుటయే విశ్వాసము)**. వెబ్‌స్టర్ డిక్షనరీలో కాన్ఫిడెన్స్ గురించి ఈ విధముగా కూడా చెప్పబడింది. **నమ్మకము, పరిపూర్ణత్వము యెడల దృఢ నమ్మకము లేదా ఇరులు చెప్పిన సత్యము యెడల స్థిరమైన నమ్మకము కలిగి యుండుట, ధైర్యముగల, మరొక డిక్షనరీలో కాన్ఫిడెన్స్ అనగా పరిపూర్ణ నమ్మిక కలిగి యుండుట.**

**నీవు సర్వోన్నతుడైన దేవుని సేవిస్తున్నావు కాబట్టి నీవు నమ్మకము కలిగి యుండగలవు! ఈ విధమైన విశ్వాసము నీవు కలిగి యండటానికి ఆయన మీద, ఆయన మార్గాల మీద నమ్మిక ఉంచడమే.** నీవు గనుక ఆయనను, ఆయన మార్గాలను తెలుసుకొని యుండక పోయినట్లయితే, **నీకు ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులలో ఆయన మీద నమ్మిక కలిగియుండ లేవు.**

దేవుని యెడల పరిపూర్ణ విశ్వాసము నీవు కలిగియున్నట్లయితే, నీ జీవితంలో ఎదురయ్యే ప్రతీ పరిస్థితిలోనూ కూడా నీవు చక్కగా నడువగలవు.

కొన్ని సార్లు మనము సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు ( కొన్ని విషయాల వలన) వ్యతిరేక ఆలోచనలు ఒకదాని తరువాత ఒకటి మనమీద దాడి చేస్తూ మన మనసులను కలతపెడుతూ ఉంటాయి. ఎలాంటి సమస్య అయినప్పటికీ పరవాలేదు, మనము అనుభవించిన శ్రమలను బట్టి అనుభవాలను నేర్చుకుంటాము కాబట్టి, వెంటనే ప్రభువుతో విషయాలను చెప్పుకోవటానికి ఆయనయందు, ఆయన మాటయందు, ఆయన మార్గాలయందు నమ్మిక యుంచి ప్రార్ధనలో ఉయన వైపు తిరగాలి. ఆ విధంగా చేసినప్పుడు, మన ఎదురుగా ఉన్న సమస్యల గుండా మనలను తీసుకు వెళ్ళడమే కాకుండా సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని వాటిని అధిగమించి, మరొకసారి మనము ఆయన విశ్రాంతిని, నీతిని, సమాధానమును, ఆనందమును ఆనుభవించునట్లుగా చేస్తాడు.

మన పరిస్థితులు మనలను కలవరపరచి మనలను బలహీన పరచే సందర్భాలుంటూ ఉన్నాయి. అయితే ఎందుకు మనము బలహీనుల మవుతున్నాము. మన జీవితాలలో మనకెదురయ్యే పరిస్థితులను సహించు కుంటూ వెళ్ళడం ద్వారా మనం బలహీన పరచబడుతూ ఉంటాము. ప్రతికూల మరియు బాధతో కూడిన అనుభవాలు, నిరాశలు, తృణీకరణలు, నమ్మకద్రోహము, గతమును గూర్చిన చేదు జ్ఞాపకాలు ఇవన్నీ మన మనసులమీద, గుర్తులను వదలి వెళ్ళడం వలన మన మనసు "గాయపరచబడి" అలసిపోతుంది. గతములో జరిగిన ఈ పరిస్థితుల ప్రభావము వలన, కొన్నిసార్లు మనము అణగగొట్ట బడినవారముగా ఉండి, ముందుకు కదలుటకు ధైర్యము లేక భయముతో మన యెదుట ఉన్న క్లిష్ట పరిస్థితులను అధిగమించగలిగిన సామర్ధ్యము ఉండి కూడా అధిగమించ లేకపోతున్నాము.

దీనికి ఉదాహరణగా దేవుడు నన్ను గూర్చిన ఒక విషయమును చూపించాడు. నా చిన్నతనంలో నేను మా అమ్మచేత, నాన్నగారి చేత, నా సహోదరులచేత కూడా కఠినముగా అజమాయిషీ చేయబడేదాన్ని. దానిని గూర్చి నేనేమి చెయ్యగలను? నేను పెద్దదాన్ని అయ్యాను, కాలేజి చదువు అయ్యింది. నాకు వివాహమయ్యింది. తరువాత 25 సంవత్సరాలు నా భర్త చేత అజమాయిషీ చేయబడ్డాను. నాలో ఏ విధమైన ధైర్యము లేదు. భయముతో బ్రతికాను. భయముతో బ్రతికే వ్యక్తిలో స్థిర నిశ్చయత ఉండదు.

నేను చెప్పదలచిన విషయము ఏమనగా ఇతరులచేత అణపబడి, ని

యంత్రించబడు చున్నప్పుడు, చేదు అనుభవాలు మన మనసులో నిల్వ చేయబడి మనం ఎక్కడికి వెళ్ళినా ఈ భారము మనతో వస్తూ మన ప్రాణములకు అలసట, భయము, అవిశ్వాసమును కలిగించి మనకు ఎదురౌతున్న సమస్యలను అధిగమించగలిగిన శక్తి ఉండి కూడా అధిగమించలేని స్థితికి తీసుకు వస్తుంది.

మీ విశ్వాసమును పోగొట్టు మరొక విషయమేమనగా " అవిధేయత". దేవునికి అవిధేయత చూపించడం వలన మీ హృదయము కఠిన పరచ బడుతుంది. హృదయ కాఠిన్యము పాప స్థితిని తెలియచేస్తుంది.

హెబ్రీ 3:13-15 **"నేడు మీరు ఆయన శబ్ధమును వినిన యెడల కోపము పుట్టించినప్పటివలె మీ హృదయము కఠినపరచుకొనకుడని ఆయన చెప్పెను గనుక పాపము వలన కలుగు భ్రమ చేత మీలో ఎవడును కఠినపరచ బడకుండునట్లు నేడు అనబడు సమయముండగానే ప్రతి దినము ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి. యేలయనగా మొదటినుండి మనకున్న దృఢ విశ్వాసము అంతము మట్టుకు గట్టిగా చేపట్టిన యెడలనే క్రీస్తులో పాలివారమై యుందుము" .** నీవు ఎవరివైనా నాకు పరవాలేదు, ఎవరు నీకు ఏమి చెప్పినా నాకు అనవసరం. కాని దేవుడు దేని గూర్చి యైనా చేయవద్దని నిన్ను ఆజ్ఞాపించినట్లయితే దానిని ఏ విధముగా నైననూ చేసేవాడవుగా ఉన్నావా?

దేవుడు నీకు ఏదైనా ఆజ్ఞాపించినప్పుడు (**ఆయన స్వరమును నీవు వినినప్పుడు**) అది ఏ విధంగా చేయాలో కూడా నీకు చూపించినప్పుడు నీవు దానిని చేయనియెడల వెంటనే నీలో అవిశ్వాసము చోటు చేసుకుంటుంది. 1 వ సమూయేలు 15:23 ఈ విధముగా చెప్తుంది. **" తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయను పాపముతో సమానము. మూర్ఖత్వము అగు పరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెను".** యోహాను 15:6 లో ఈ విధముగా చెప్పబడింది. **" ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగవలె బయట పారవేయబడి ఎండిపోవును. మనుష్యులు అట్టివాటిని ప్రోగు చేసి అగ్నిలో పారవేయుదురు. అవి కాలిపోవును." చివరిగా ఏమిటి అంటే మీ హృదయములు దేవుని విషయంలో కఠినపరచబడతాయి. మీ హృదయము కఠినపరచబడినప్పుడు, మీలో విశ్వాసము/ఆత్మస్థైర్యము ఉండదు. అపరాధభావన ఏర్పడుతంది.**

దేవునిలో పరిపూర్ణ విశ్వాసముతో నడచుటకు అటంకముగా ఉండే మరొక విషయము **అపరాధభావన**. పాప ఫలితంగా వచ్చేది అపరాధ భావన. హృదయపూర్వకంగా దేవునితో లోతైన సహవాసంలో కొనసాగాలని నీవు ఆశించిన ప్రతీసారీ, ఏదో ఒక మూలనుండి నీ ఆలోచనలను చెల్లా చెదురు చేస్తూ నిన్ను ఉచ్చులోనికి నెట్టడానికి ఏదో ఒకటి ప్రయత్నం చేస్తుంది. దేవునితో సహవాసము కలిగి ఆయనయందు ఆనందించాలనే నీ ఆలోచన ఒక్క నిముషములో కనుమరుగైపోతుంది, ఆ మరుక్షణమే అపరాధభావము చేత జయించబడి విశ్వాసాన్ని కోల్పోయి నిరాశ, నిస్పృహాలలో చిక్కుకుంటారు. కొన్నిసార్లు మీ జీవితంలో ఎప్పుడో జరిగిన సంఘటనలు వాటి జ్ఞాపకాల కూడా అయి ఉండవచ్చు.

ఏది ఏమైనా ఆ స్థితిలో నీవు నిలిచి యుండవద్దు. నీవు నీలో ఉన్న జయించు వానికి అవకాశము ఇచ్చినట్లయితే ఆయన నిన్ను బలపరచి తిరిగి నీ ఆత్మస్థైర్యమును లేదా నీ విశ్వాసమును సంపాదించు కొనునట్లు నీకు శక్తిని అనుగ్రహించగలడు. ఆయనలో నీవు ఐఖ్య సంబంధము కలిగియున్నట్లయితే నీవు ఈ విధముగా చెప్పగలవు **" నన్ను బలపరచు క్రీస్తునందే నేను సమస్తమును చేయగలను"** (ఫిలిప్పీ 4:13) ఆయనయందు నీవు బలపరచబడగలవు. **నీ జీవితములో ఏమి సంభవిస్తున్నప్పటికి క్రీస్తునందు నీకు విజయము చేకూరుతుంది.**

అనేక రకాలైన ఊహలతో నీ మనస్సు ఢీకొట్టబడుతుంది. ఆయన

యందు, ఆయన మార్గముల మీద నీవు నమ్మకముంచకుండా, నీ ఊహలవైపు మనస్సు ఉంచినట్లయితే, తప్పనిసరిగా నీవు విశ్వాసమును కోల్పోతావు. నీవు కోల్పోయిన విశ్వాసమును తిరిగి పొందాలంటే ప్రార్థనవైపు మరలాలి. ఇలాంటి అనుభవము నీకు కలిగిందా? కలిగి యుండవచ్చు అనుకుంటున్నాను. **ప్రార్థనతోపాటు విశ్వాసము, నిశ్చయత, ధైర్యము, మరియు స్తుతి మొదలగువాటిని దైనందిన జీవితములో కలిగి నడచుకోవలసిన అవసరత ఉంది.**

పరిపూర్ణ విశ్వాసము అవిశ్వాసమును పారద్రోలును అనే విషయము నీకు తెలుసా? నీకు ఎదురయ్యే ప్రతీ పరిస్థితి లోను, దేవుని యందు విశ్వాసముంచినట్లయితే నీ మనసును ఢీకొడుతున్న, కల్లోల పరుస్తున్న ఆలోచనలన్నింటినీ నీలో ఉన్న విశ్వాసము పారద్రోలుతుంది. నీవు దేవుని యందు విశ్వాసముంచినపుడు, నిన్ను ఉచ్చులోనికి లాగి పడద్రోయాలని ప్రయత్నిస్తున్న ప్రతి వ్యతిరేక ఆలోచనలను ఇది పారద్రోలుతుంది.

పరిపూర్ణ విశ్వాసము సందేహమును భయమును,అపనమ్మకత్వమును, చింతను, ఆందోళనను పోగొడుతుంది. దేవునిలో నిలచిన వ్యక్తి తన శక్తి సామర్థ్యాల మీదనమ్మిక కలిగి నిర్ణయాలు తీసుకోడు గాని దేవుని యందు విశ్వాసమును బట్టి నిర్ణయాలు తీసుకుంటాడు. ఇలాంటి వ్యక్తిని మీరు చాలా సులభముగా గుర్తించవచ్చును. వారి జీవితాలలో నరక ద్వారములు తెరువబడి వారి ముందు ఉంచబడినప్పటికి దేవుడు వారితో ఉన్నందువలన దానిని దాటి పోగలమనే నమ్మికను కలిగిఉంటారు. ఆయన ఏ విధముగా క్రియ జరిగిస్తాడో వారికి తెలుసు. పరిస్థితి ఎలాంటిదైనా, విషయము ఎంత ప్రతికూలమైనా, (లోకసంబంధమైన పంచేంద్రియ జ్ఞానమునుబట్టి) దేవుడు సమస్తమును తన స్వాధీనములో ఉంచుకొని వారిని విజయపథమున నడిపించగలడని నమ్ముతారు.

వారు అపవాది తంత్రములను గ్రహించడం నేర్చుకున్నారు. క్రీస్తునందు జయశీలురుగా ఏ విధంగా ఉండాలో నేర్చుకున్నారు. శోధనలలో ఎలా మెలగవలెనో దానిని అదిలోనే ఎలా త్రుంచాలో వారు నేర్చుకున్నారు. యేలయనగా శోధనకు అవకాశము ఇచ్చినట్లయితే అది పరిపూర్ణ విశ్వాసమును దొంగిలించగలదు.

ఏ విధముగా శోధనను నీవు ఎదుర్కొనగలవు? శోధనలో పడుట అనగా ఆత్మసంబంధమైన మరణము అని గ్రహించవలెను. శోధన అనగా క్రీస్తునందలి జయజీవితము దొంగిలించడానికి వచ్చినది అని గ్రహించాలి. ఇది దేవునిలో క్రీస్తుయొక్కఉన్నతమైన పిలుపునకు లోబడి బహుమానము పొందగోరి గురి యొద్దకు మీరు పరుగిడుచూ, నిరాడంబరత్వముతో కూడిన ఇరుకుమార్గమునుండి మిమ్ములను తొలగించడానికి వచ్చినది. మీలో ఉన్న బలహీనతలను ఇది వెలికి తీస్తుంది. అయినప్పటికి మీరు దానిని జయించాలి.

శోధన ఎందు నిమిత్తము వచ్చినదో మీరు గ్రహించినట్లయితే సంతోషించి ప్రభువుతో ఈ విధముగా చెప్పవలెను. ప్రభువా ఈ బలహీనతను నాకు తెలియపరచి నందుకు వందనాలు. దీనిని మీరు సరి చేయవలెనని మిమ్ములను వేడుకొనుచున్నాను. ఎందువలననగా నిన్ను బట్టి మేము సమస్తమైన వాటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. దీనిని జయించగలము. నీ జీవితములో జయించలేనిది ఏదీ లేదు. ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా సమస్తమును జయించగలరు.

శోధనలు అనేక రూపములలో వస్తాయి. తమ సలహాను వినునట్లు చేయు ప్రజలనుండి శోధన రావచ్చు. దేవుని ఆత్మ చేత నడిపించబడకుండాఉన్న వారి సలహాలను విని మీరు ఆచరించినట్లయితే మీరు ఆత్మస్థైర్యమును/పరిపూర్ణ విశ్వాసమును కోల్పోవడానికి అవకాశము ఉంది. ఉద్యోగ ప్రయత్నము చేస్తాము, వాస్తవానికి ఉద్యోగము పాపము కాదు. కాని అది

దేవుని చేత నిర్ణయించబడినదా? లేదా? శోధకుడు యోబును పరిశోధించు నిమిత్తము దేవునిచేత పంపబడ్డాడు. యోబు స్నేహితులు యోబు గొప్ప భయంకర పావ కార్యములు జరిగించుట వలన ఈ శ్రమ ఇతనికి సంభవించినదని తలంచిరి. ఈ దురవస్థ ఖశ్చితముగా దుష్టత్వము విత్తువానికి సంభవిస్తుంది. యోబు 4వ అధ్యాయము చదివినట్లయితే మీరు గ్రహించగలరు. వారు అతని యెడల అన్యాయపు తీర్పును ఇచ్చారు. అతని ఆశను తొలగించి అతని ఆత్మస్థైర్యమును చీల్చి చెండాడారు. తనకు ప్రస్తుతము ఎదుర్కొంటున్న శ్రమలతో పాటుగా వీరి మాటలు, తీర్పులు మరియు సంభాషణలు యోబును మరింత కృంగదీసాయి.

శరీర సంభంధులనుండి మనము సలహాలను స్వీకరించరాదు. శరీర సంభంధమైన మనస్సు నుండి సలహాలను స్వీకరించి నట్లయితే మరణములో జీవిస్తాము. ఆత్మ స్థైర్యమును కోల్పోతాము. ఒక అబద్ధమును మీరు నమ్మి నట్లయితే విశ్వాస రహితులగుదురు. ఎందువలన అనగా అవిశ్వాసములో నీవు ప్రవేశిస్తావు. అవిశ్వాసము యొక్క ఫలితము దేవుని యందలి విశ్వాస రాహిత్యము. శోధన మనలను దోచుకొనుటకును, చీల్చుటకును, అసత్యమును నమ్మునట్లును ప్రోత్సా హిస్తుంది. అట్టి పరిస్థితిలో దేవునితో మనము ఈ విధముగా చెప్పవచ్చు. ప్రభువా శోధన బట్టి నీకు వందనాలు. నన్ను బలపరచి నట్లయితే దీనిని జయించగలను. నీవు నన్ను బలపరచువాడవును సహాయము చేయువాడవై యున్నావు. నా బలహీనతను తెలియపరచినందుకు వందనాలు. ఇప్పుడు నీ దాసుడనైన నేను బలము గలిగి యుండుటకు నాకు సహాయము చేయుము. నేను వేటియందు బలహీనుడనో మీరు దానియందు బలము కలిగియున్నారని యెరుగుదును. దేవా నీకు వందనాలు.

శోధన మీకు ఎదురైనప్పుడు మీరు యేసు వైపు చూడవలెను. తదుపరి ఆయన నేత్రాలతో ఈ సమస్యను మరియొక సారి చూచినట్లయితే నీ బలహీనతను నీవు తెలుసుకొనవచ్చును. దానిని ప్రభువు పాదముల యొద్ద ఉంచినట్లయితే నీవు జయించగలవు. శోధన నీ యొద్దకు వచ్చినప్పుడు మీరు ఈ విధముగా చెప్పవలెను. నేను క్రీస్తులో ఏమై యున్నానో నేను ఎరుగుదును. శోధకుడు నాకు తెలును. వాని ఉద్ధేశ్యములు నేను ఎరుగుదును. ఇదిమరణమునకే గాని జీవమునకు కాదని నాకు తెలుసు. అనుదినము నేను జీవమునే ఎంచుకొనుచున్నాను. నా మనస్థైర్యమును కోల్పోవుట నాకిష్టము లేదు. యేసుప్రభువు నందు ధైర్యమునే కోరుచున్నాను. ప్రభువైన యేసుక్రీస్తునందలి జయ జీవితమును కోల్పోవుట నాకు ఇష్టము లేదు. మనసులోని నరకపు అలోచలలో ప్రవేశించి బాధింపబడుట నాకిష్టము లేదు. దేవుని యధార్ధతను, సమాధానమును, సంతోషమును అనుభవింప ఆశించుచున్నాను. ఆశాశ్వతమైన దానికి నేను లొంగదలచ లేదు. ఇప్పుడే శాశ్వతమైన వాటిని అనుభవింప ఆశించుచున్నాను. శోధనకు లోబడి పరీక్షయందు ఓడిపోవుటకు నేను ఎందుకు సిద్ధపడాలి? ప్రభువులో నిలబడుటకు ఆశించుచున్నాను. ఆమెన్.

జయింపనాశించిన వారందరు పరీక్షను ఎదుర్కొనవలెను. ఆరణ్యములో ఇశ్రాయేలేయులు ఈ విధముగానే శోధింపబడ్డారు, పరీక్షించబడ్డారు కాని దేవుడు ఆశించిన వాగ్దాన భూమిలో వారు ప్రవేశించలేక పోయారు. ఎందుకనగా దేవుని మాటయందు వారు నిర్లక్ష్యపెట్టారు, ఆయన చెప్పువాటినెల్ల చేయ సమర్ధుడని ఆయనయందు నమ్మిక యుంచలేకపోవడమే కాకుండా ఆయనపై తిరుగుబాటు చేసి అవిధేయులుగా నడిచారు. దేవుని విషయములో వారి హృదయము కఠినపరచబడింది. జగత్పునాది వేయబడకముందే కార్యము సంపూర్తి చేయబడి యుండగా వారికి ప్రకటింపబడిన వాక్యములో విశ్వాసము మిళితమై యుండలేదు. అవిశ్వాసమునుబట్టి వాగ్దాన భూమిలో

ప్రవేశించలేక పోయిరి. శోధించబడిన పరిస్థితులో మీరు ధైర్యముగా నిలిచియుడాలని దేవుడు ఆశిస్తున్నాడు. యేసుక్రీస్తునందు నమ్మికను బట్టి శోధనలను గుర్తించి విశ్వాసమును ఉపయోగించి ప్రభువు వాటిని సంధించి దహించునట్లు ఆయనను వేడుకొనవలెను. జయించువాడు మీలో ఉన్నాడని గ్రహించినట్లయితే, మిమ్ములను బలపరచు క్రీస్తును బట్టి ప్రతీ దానిని మీరు జయించగలరు. ఆయన యందు నమ్మిక యుంచి ఆయనకు అనుమతి ఇచ్చినట్లయితే మార్పు చేయవలసిన ప్రతీదానిని ఆయన మార్పు చేస్తాడు. దేవుడు పిలిచిన పిలుపుకు తగినట్లుగా ఆయనయందు మీరు జయించ బద్ధులై యున్నారు.

దేవుని వాక్యము ధ్యానించుట ద్వారా , ప్రార్ధనలో ఆయనతో సమయము గడపుట ద్వారా మనము పరిపూర్ణ విశ్వాసము/ఆత్మస్థైర్యమును సంపాదించుకోగలము. అనుదినము ఆయనతో నడచే సంబంధము కలిగి, ఆయనతో ఐఖ్య పరచబడి ఆయన మార్గములను తెలుసుకొనుట ద్వారా మనము ఆత్మయందు స్థిరులముగా ఉండగలము. కొన్నిసార్లు కొన్ని ఆలోచనలు మనలో గలిబిలి సృష్టిస్తాయి. అలాంటి సమయములోనే ఆయనకు దగ్గరై ఆయన వాక్యమును ధ్యానించాలి. అలాంటి సమయములో విశ్వాసములో ఆయన యందు వేరు పారినవారై ఆయన విశ్రాంతిలో నిలచి శోధకుని మన జీవితములోనుండి పారద్రోలుటకు అవకాశము ఇవ్వాలి.

కొన్నిసార్లు నిరుత్సాహముతో సణగుటకును, ఫిర్యాదు చేయుటకును ఇశ్రాయేలేయులవలె శోధింపబడతాము. అయితే ఆ విధముగా చేయుట వలన ఒరిగేది ఏమీ లేదు. ఈ విధముగా చేయుట వలన సమయము, శక్తి వృధా అగుటయే కాక, నీ మనసు నరక యాతనకు గురియై మరణమునకు దారితీస్తుంది. దేవుని వాక్యమును ధ్యానించి నట్లయితే మనలో ఆత్మ విశ్వాసము పెరుగుతుంది అనే ప్రాముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకోండి.

కొన్నిసార్లు నిరాశకు లోనౌతాముకాని ఆ స్థితిలోనే ఉండవలసిన అవసరం లేదు. దేవునియందు తప్ప మరి ఎవరియందు నమ్మికయుంచిన ఉపయోగం ఉండదని మనకు తెలుసు. **మనకు కావలసినంత ఆత్మస్థైర్యమును అనుగ్రహించే ఉత్పత్తి స్థానము ఆయనే.**

**కొద్ది దినముల క్రితము భర్తతో బాధలను అనుభవించిన ఒక సహోదరితో నేను మాట్లాడటం** జరిగింది. గత వారములో ఇలాంటి విషయాలు ఎన్నో విన్నాను. మీ జీవిత భాగస్వామితో సంతృప్తి లేని సంబంధము కలిగి యున్నప్పుడు మీరు దేవుని యొద్దకు తప్పనిసరిగా రావలెను. అప్పుడు ఆ పరిస్థితిని అధిగమించి అది మిమ్మును బాధించని స్థితికి ఎదుగ గలరు. ఎందువలననగా అవతలి వ్యక్తి నడవడికలో మీరు మార్పు తీసుకుని రాలేరు. మీరు దేవునితో దగ్గర నడకను కలిగియున్నప్పుడు మీ భాగస్వామి ఆ స్థితిలో లేనప్పుడు వారి ప్రవర్తన, వారి క్రియలు మీకు బాధ కలిగించేవిగా ఉంటాయి. అయితే వారిని దేవునికి అప్పగించి మీ స్వంత రక్షణను కొనసాగించుట మాత్రమే మీరు చేయగలిగిన పనియై యున్నది.

ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 2 వ అధ్యాయము 12:15 వరకు ఈ విధముగా వ్రాయబడి ఉన్నది. **"కాగా నా ప్రియులారా మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే కాక మరియెక్కువగా నేను మీతో లేని ఈ కాలమందును భయముతోను, వణకుతోను మీ స్వంత రక్షణను కొనసాగించుకొనుడి. ఎందుకనగా మీరు యిచ్ఛయించుటకును, కార్యసిద్ధి కలుగజేసికొనుటకును తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య నిరవరాదులును, నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులైనట్లు సణుగులును సంశయములును మాని సమస్త కార్యములను చేయుడి".** దేవుని విశ్రాంతిలో మీరు నిలిచినపుడు మీ జీవిత భాగస్వామిని, స్త్రీ అయినా, పురుషుడైనా వదలి ఉండగలరు.

ఆయనలో మీరు ఏమైయున్నారో దానిని గూర్చిన గ్రహింపును, స్థిర నిశ్చయతను కలిగి మీరు నడచుకొనవలెనని ఆయన మిమ్మును పిలచియున్నాడు. అయితే దేవుని బిడ్డలలో కొంతమంది దానిని గూర్చిన సంపూర్ణ గ్రహింపు లేక వారు ఆయనయందు ఏమైయున్నారో తెలుసుకోలేని స్థితిలో ఉంటున్నారు. వారు ఎవరో క్రీస్తునందు ఏ స్థానమునకు వారు పిలువబడ్డారో గ్రహించియున్నట్లయితే శోధనలకు వారు చోటివ్వరు.

మీ స్థిర నిశ్చయతను లేదా మీ పరిపూర్ణ విశ్వాసమును దొంగిలించేది ఏది? అది భయమా? భయము నీ ఆత్మస్థైర్యమును దెబ్బతీస్తుంది. ఆయనయందు మీరు ఏమై యున్నారో అనే విషయాన్ని మరచిపోయేటట్టు చేస్తుంది. కొన్నిసార్లు నీ జీవితములోని బాల్యదినములలో లేదా మరి యేసమయములోనైన జరిగిన గత అనుభవాల తాలూకు జ్ఞాపకాలు, అపరాధ భావనలు నీ అంతరంగపు లోతులలో పాతిపెట్టబడి నీవు అందరికన్న తక్కువ అనే భావమును నీలో ఏర్పరుస్తుంది.

ఈ కోవకు చెందినవారు చాలా ఎక్కువమంది నాకు తెలుసు. వారి జీవితములో పలుమార్లు కొట్టబడి, దూషించబడి, మీరు ఎందుకూ పనికిరారు అని చాలామంది చేత అపహసించబడేవారుగా ఉన్నారు. వారు ఎదుర్కొన్న పరిస్థితులను బట్టి వారి అంతరంగములో ఈ అబద్ధము ముద్రింపబడి ఉన్నది. అప్పుడప్పుడే విశ్వాసమునకు సంబంధించిన మొలకలు మొలకెత్తినప్పటికిని, ఎవరైనా ప్రతికూల ఆరోపణలు చేసినప్పుడు లేదా అసత్యము చెప్పినప్పుడు ఇవి వారిని తిరిగి నరక వేదనకు గురి చేస్తాయి. ఈ కారణమును బట్టి కొంతమంది ప్రభువులో వారు ఏమైయున్నారో అనే గ్రహింపునకు రావడానికి ఎక్కువకాలము పట్టుచున్నది. ఇందునుబట్టే మనము ఎవరికిని తీర్పులు తీర్చకూడదు. వారు గతములో ఎలాంటి అనుభవాలకు లోనైయున్నారో మనకు తెలియదు. ప్రస్తుతము వారు ఉన్న స్థితిలో వేటిని జయించాలో కూడా మనకు తెలియదు. కొంతమంది ఇతరులకంటె కొంచెం ఎక్కువ కాలము శోధించబడ్డారు. అందుచేత వారు దేవునిలో ఎదగడానికి పరిపక్వతను అందుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. గతములో వేటి విషయమై శోధనకు గురయ్యారో, అట్టి బలహీనతలను అధిగమించడానికి ఎక్కువ సమయం వారికి పడుతుంది.

ఇంతక్రితము చెప్పబడినట్లుగా భయము విశ్వాసమును కోల్పోవునట్లు చేస్తుంది. మీరు మీకెదురైన క్లిష్ట పరిస్థితులను మాత్రమే దృష్టియుంచి దేవునిపైన ఆయన మాటపైన లక్ష్యముంచలేనప్పుడు మీ జీవితములో ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. పరిస్థితుల మీద లక్ష్యముంచి మీ మనసులో ఏర్పడే భయాందోళనలను జీర్ణించు కుంటూ గడిపినట్లయితే మీ మనోస్థైర్యము ఊగిసలాడుతుంది.

శ్రమలపాలైన యోబు దీన స్థితిలో ఉండగా ఇతరులనుండి వచ్చిన తప్పుడు సలహా అతనికి అడ్డుబండగా నిలచినది. స్నేహితులు ఇచ్చిన చెడు సలహాలను సరియైనవని అనుకున్నాడు. అతని జీవితములో ఏర్పడిన దుస్థితికి కారణమైన పాపమును వారు కనుగొన్నామని భ్రమించి అతనికి సలహాలను ఇవ్వడము జరిగినది. అవి సత్యదూరము కనుక వాటిని వినుట ద్వారా యోబు తన ఆత్మస్థైర్యమును కోల్పోయి తనను తాను నిందించుకోవడం చూస్తాము.

పాపము, అవిధేయత మరొక అడ్డుబండగా నిలుస్తుంది. నిజమైన విశ్వాసము ఏమిటి అనగా, దేవుని గూర్చి ఎరుగుటయు, సమస్తమును ఆయన ఆధీనములో ఉన్నాయని, ఆయన అనుమతి లేకుండా మనకు ఏదీ సంభవించలేదనుటయే. మన జీవితములో జరగకూడనిది ఏదైనా అనుమతిస్తే, దానిపట్ల ఆయనకు ప్రత్యేక ఉద్దేశ్యము ఉన్నదని గ్రహింపవలెను. రోమీయులకు వ్రాసిన పత్రిక 8: 28 లో ఈ విధముగా వ్రాయబడినది. “ **దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి**

**జరుగుచున్నవని యెరుగుదుము."** రోమా 8:37-39 వరకు ఈ విధముగా ఉంది. **" అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను, జీవమైనను, దేవదూతలైనను, ప్రధానులైననూ, ఉన్నవియైనను, రాబోవునవియైనను, అధికారులైనను ఎత్తైనను, లోతైనను, సృష్టింపబడిన మరి యేదైనను మన ప్రభువైన క్రీస్తుయేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను యెడబావ నేరవని రూఢిగా నమ్ముచున్నాము".** మరణముకాని, మరియేదైనా, ఎవరైనా దేవుని ప్రేమనుండి మనలను యెడబాప నేరవు.

దేవుని గూర్చిన జ్ఞానము, ఆయనలో నీకున్న స్థానమును ఎరుగుట ద్వారా ఆయనయందలి నీ విశ్వాసమును కాపాడుకొనగలవు. ఆయన వాక్యమును తెలుసుకొని ఆయన మీతో స్పష్టముగా ఇతరుల ద్వారా మాట్లాడిన విషయములను, ఆయన వాగ్దానములను సత్యము అని నమ్మినట్లయితే అది మీకు ఆదరణను బలమును ఇస్తుంది. మీ విశ్వాసమును కదలించేది ఏది ఎదురైనప్పటికి ఆయన యందు మీరు జయించు వారై యున్నారు. మీ చుట్టూ ఉన్నటు వంటివారు మీకు వ్యతిరేఖముగా పనులు జరిగించుచూ మీపైకి వస్తున్నప్పుడు ఆయన మీకిచ్చిన వాగ్దానమును జ్ఞాపకమునకు తెచ్చుకొని ఆయనయందు ధైర్యము కలిగి యుండవలెను. అన్ని పరిస్థితులలో ఆయనలోను, ఆయనయందు మాత్రమే మీరు ధైర్యము కలిగియుండ వలెను.

నేను మీతో చెప్పునది ఏమనగా ఈ గడియలోనే మీరు ఆయనయందు ధైర్యము కలిగియుండవలెను. దేవుడిచ్చు ధైర్యమును బట్టి అంతమువరకు అనగా యేసుక్రీస్తునందలి మీ విశ్వాసపు నడక అంతము వరకు కొనసాగవలెను. దావీదు కీర్తనలు 73వ అధ్యాయము 26:28 వరకు ఈ విధముగా ఉంది. **" నాశరీరము నా హృదయము క్షీణించిపోయినను దేవుడు నిత్యము నా హృదయమునకు ఆశ్రయదుర్గమును, స్వాస్థ్యమునై యున్నాడు. నిన్ను విడిచి వ్యభిచరించువారినందరిని నీవు సంహరించెదవు. నాకైతే దేవుని పొందు ధన్యకరము. నీసత్యకార్యములను నేను తెలియచేయునట్లు నేను ప్రభువైన యెహోవా శరణుజొచ్చి యున్నాను.**

హెబ్రీ 10 వ అధ్యాయములో ఆయన యొద్దకు మనము ఎలా రావలెనో తెలియచేయబడింది. ప్రార్ధనా విజ్ఞాపనల ద్వారా మన విన్నపములను ఆయనకు తెలియచేయవలెను. అట్టి పరిశుద్ధ స్థలములోనికి ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఆయన కృపాసనము నొద్దకు చేరవచ్చును. తెర దాటి ఆయన సన్నిధికి ధైర్యముతో వచ్చినప్పుడు యధార్ధమైన హృదయముతో ఆయన మన మనవులను తప్పక ఆలకించును అనే సంపూర్ణ నిశ్చయతతోను, ధైర్యముతోను ఆయన దరి చేరాలి. ఆయన మనవులను ఆలకిస్తాడు అనే స్థిర నిశ్చయత లేదా ధైర్యము చాలామందిలో లేదు. వారిలో స్థిర నిశ్చయత, ధైర్యము లోపించి యుండుటకు గల కారణము వారి అంతరంగములో అనేక సమస్యల వత్తిడిని మోస్తూ, దాని ఫలితముగా వారి ఆలోచనను బట్టి దేవుని తక్కువగా చేసేవారిగా కనబడుతున్నారు. వారి జీవితంలో ఏవి సంభవిస్తున్నప్పటికినీ, దేవుని ఒక మూలన కూర్చోబెట్టినట్లుగా వారు చేస్తారు. హెబ్రీ 10:19-39 వరకు మనం గమనించినట్లయితే 19 వ వచనము వరకు చదివినట్లయితే 19 వ వచనము ఈ విధముగా చెప్పబడింది. **" సహోదరులారా, యేసుక్రీస్తు రక్తము వలన పరిశుద్ధ స్థలమందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది.....".** మరొక మాటలో చెప్పవలెనంటే మన ప్రార్ధన అంతరంగము నుండి వచ్చినదై యుండవలెను. యేలయనగా దేవుని రాజ్యము, ఆయన సింహాసనము మనలోనే ఉన్నది. ఆయన సన్నిధి లోనికి మనం ప్రవేశించినప్పడు భయముతోను, వణకుతోను రావలెనని ఆశించుట లేదు కాని మీరు గొప్ప **ధైర్యముతో ఆయన యొద్దకు వచ్చి** ఆయనతో మాట్లాడవలెనని చెప్పుచున్నాడు. మీరు ధైర్యముతో ఈవిధముగా చెప్పవచ్చును. **" నేను**

**దేవునితో ముఖాముఖిగా సంభాషించ వెళ్ళుచున్నాను".** అతి పరిశుద్ధ స్థలములో ఉన్న తండ్రియైన దేవుని యొద్దకు ఆయనతో ధైర్యముగా సంభాషించుటకు మనకు అర్హత లేనప్పటికిని ప్రభువైన యేసుక్రీస్తు కల్వరిలో చేసిన కార్యమును బట్టి అనుమతి మనకు లభించినది. **ఎప్పుడయిన సరే నిరాటంకముగా ఆయన పరిశుద్ధ సాన్నిధ్యమునకు సంపూర్ణ నిశ్చయతతో ఆయనతో సంభాషించుటకు మనము ప్రవేశించవచ్చును.** నేను ఏమి చెప్తున్నానో మీరు గ్రహిస్తున్నారా? యేసుక్రీస్తు చేసిన కార్యమును బట్టి తెర చినిగెను. **ధైర్యముతో మనము లోపల ప్రవేశించగలము.** ఎప్పుడో చనిపోయిన తరువాత మాత్రమే ఆయన సన్నిధికి చేరతాము, ఇప్పుడు మార్గమధ్యములో ఉన్నాము అనుకుంటున్నారా? అది తప్పు. ఇప్పుడే ఉన్నపాటునే!

ఈ ఉద్ధేశ్యము కొరకే ఆమోసు గ్రంథంలో ఈ విధముగా చెప్తున్నాడు. ఆమోసు 9:11-15 మరియు అపొస్తలుల కార్యములు 15:16-17 వరకు ఈ విధముగా వ్రాయబడింది. " పడిపోయిన దావీదు గుడారమును ఆ దినమున నేను లేవనెత్తి దాని గోడను బాగు చేసి దాని పాడయిన చోట్లను బాగుచేసి, ఎదోము శేషమును నా నామము ధరించిన అన్యజనులనందరిని నా జనులు స్వతంత్రించు కొనునట్లు పూర్వపు రీతిగా మరల దానిని కట్టుదును." వారు లోనికి ప్రవేశించుదురు వెలుపలికి వెళ్ళరు. దావీదు గుడారమును పునర్నిర్మించుటకు కారణము ఏమనగా అడ్డు తెర దానిలో లేదు. ముఖాముఖిగా దేవుని మనము చూచెదము.

తండ్రియైన దేవునితో దావీదునకు ఎంతో సమీప సంబంధము ఉన్నది. ఏ సమయమందైనా , దేనిని గూర్చియైనా దేవునికి తెలియపరచేవాడు. తన శత్రువులను గురించి సమస్యలు గురించి దేవునితో సంభాషించేవాడు. దానివలన ఆయన బలవంతుడుగాను, ధైర్యవంతుడుగాను అగుపించేవాడు. శత్రువులు అతనిముందు ఉంచిన అడ్డును లేదా వినాశనమును ధైర్యముతో ఎదుర్కొనేవాడు. ఎందుకనగా అన్నివేళల తండ్రి తన చెంతనే ఉన్నాడని ఆయన యెరుగును. ప్రార్ధనలో ప్రతీ సారీ దేవుని వైపు తిరగేవాడు, దేవుడంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఆయనను ఆరాధించి స్తుతించేవాడు. నీవు దేవునిని వ్యక్తిగతముగా తెలుసు కొననట్లయితే, ఏవిధముగా ఆయనయందు నమ్మిక యుంచగలవు?

**" కాబట్టి సహోదరులారా, యేసు మన కొరకు ప్రతిష్ఠించిన మార్గమున అనగా నూతనమైనదియు జీవము గలదియు ఆయన శరీరమను తెర ద్వారా యేర్పరచబడినదియునైన మార్గమునఆయన రక్తమువలన పరిశుద్ధ స్థలమందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది."** యోహాను 14:6 లో యేసు ఈ విధముగా చెప్పెను. " నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు. **"ఆయన శరీరమను తెర ద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున ఆయన రక్తమువలన పరిశుద్ధ స్థలమందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడు ఉన్నాడు గనుక యథార్థమైన హృదయముతో ఆయన యొద్దకు చేరుదము".....** మరొక మాటలో చెప్పవలెనంటే ఆయన యొద్దకు వచ్చునప్పుడు యధార్థమైన హృదయముతో రావాలి( ఆయనను గౌరవించాలి). 1 యోహాను 5:14 -15 లో ఈ విధముగా ఉంది. **"ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా మనమేదిఅడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను మన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము."**

హెబ్రీ పత్రిక 10:22-23 వచనాలు కొనసాగించినట్లయితే ఈ విధముగా ఉంది ''మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు **ప్రోక్షింపబడిన** హృదయములు గలవా

రమును నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము." వాగ్దానము చేసినవాడు నమ్మ దగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. ముందు వెనుకకు ఊగిసలాడకూడదు. కొంచెము సమయము నమ్మిక కలిగియుండుట, మరుక్షణమే నమ్మిక కోల్పోవుట అనేవి ఉండకూడదు. విశ్వాసమందు సంపూర్ణ నిశ్చయత కలిగి యుండ వలెను. **"కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము"**

ఇంతక్రితము చెప్పబడినది జ్ఞాపకమునకు తెచ్చుకొన్నట్లయితే పాపము ధైర్యమును దొంగిలించేదిగా కనబడుతుంది. 26 నుండి 28 వచనములలో ఈవిధముగా చెప్పబడినది. **"మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకంగా పాపము చేసిన యెడల పాపములకు బలి ఇకను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును. ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించిన యెడల ఇద్దరు ముగ్గురు సాక్షులు మాట మీద కనికరింవకుండ వాని చంపించుదురు"**. దేవుడు మోషేద్వారా ఇవ్వబడిన వాటిని తృణీకరించినవాడు అరణ్యమందు **నశించుట** చూడగలము. ఎందుచేతననగా వారు శరీరాను సారముగా జీవించుటకు నిశ్చయించు కొన్నారు గాని దేవుని యందు నమ్మికతో జీవించుటకు నిశ్చయించుకొనలేదు.

29 వ వచనములో ఈ విధముగా వ్రాయబడినది. **"ఇట్లుండగా దేవుని కమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించిన వాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?** దీని అర్థము ఏమిటి? నీవు దేవుని కుమారుడవు. 1 యోహాను 3:1-2 వచనాలలో ఈ విధముగా వ్రాయబడినది.**"మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ అనుగ్రహించెనో చూడుడి, మనము దేవుని పిల్లలమే. ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమౌదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము.** నీవు దేవుని కుమారుడవు కాని యేసుప్రభువు అద్వితీయ కుమారుడు. అనేకమందిలోఆయన ప్రథమఫలము. **"ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడు ఎవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యముగల వారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను."** (రోమా 8:29). **ఆయన క్రీస్తు.** ఆయనలో పాపము లేదు. మన నిమిత్తము పాపిగా ఎంచబడెను. అందువలన మనము దేవునియందు నీతిమంతులుగా ఎంచబడుటకును ఈలాగు జరిగెను. మనము పాపములో నడచినప్పుడు ఆయనను పాదాల క్రింద త్రొక్కినట్లుగా అర్థము చేసుకొనవచ్చును. "పాదము" నడకకు ప్రతినిధిగా ఉంది.

హెబ్రీ 10:30-31 వచనాలలో ఈ విధముగా ఉంది. **" పగ తీర్చుకొనుట నా పని, నేనే ప్రతిఫల మిత్తునని మరియు ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పినవానిని యెరుగుదుము గదా. జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము.** ప్రస్తుతము మనము ఈపరిస్థితిలోనే

ఉన్నాము. న్యాయ తీర్పు దేవుని గృహములోనే ప్రారంబించ బడినది. 1 వ పేతురు 4:17 లో ఈ విధముగా వ్రాయుబడినది. **" తీర్పు దేవుని యింటివద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది. అది మనయొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి సంగతి యేమవును?"** ఇది నీతోను నాతోను ప్రారంభించబడుతుంది.

హెబ్రీ 10:32-35 వరకు ఈ విధముగా వ్రాయుబడి ఉంది. "అయితే మీరు వెలిగింపబడిన మీదట, శ్రమలతో కూడిన గొప్ప పోరాటము సహించిన పూర్వదినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి....... కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును." దేవుని యందలి మీ ధైర్యమును ఏ వ్యక్తి లేదా ఏదీ దొంగిలించకుండా చూచుకొనవలెను. ఎవరి నిమిత్తము దానిని వదలవద్దు. దేనినిమిత్తము, ఏ పాపము నిమిత్తము శరీర సంభంధమైన ఏ యిచ్ఛలకును దేవుని యందలి నమ్మకమును విడువవద్దు. ఎవనిని దానిని దోంగిలించనీయువద్దు, దానిని పారవేయవద్దు. ఇది నీకు ఆయన చేత యివ్వబడినది. అమూల్యమైనది. ఆయనను స్వీకరించిన ప్రతీ ఒక్కరికి అనుగ్రహింపబడినది. యోహాను 1:12-13 లో ఈ విధముగా వ్రాయబడినది. **" తన్ను ఎందరంగీకరించిరో వారందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయున అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తము వలనైనను శరీరేశ్ఛల వలనైను, మానుషేశ్ఛల వలనైను పుట్టినవారు కారు."** నీవు ఎంతో అమూల్యమైన వాడవు, అందు చేత క్రీస్తు నందలి ధైర్యమును ఎవరును దొంగిలించకుండ చూచుకొనవలెను. అనేకమంది వద్ద నుండి చాలా కాలము వాడు దీనిని దొంగిలిస్తూ ఉన్నాడు. నేను మాట్లాడిన దొంగ శరీరమై యున్నది. దురాత్మ శరీర మందు పని చేపి బహు కాలమునుండి దొంగిలించినదై యున్నది. **ప్రభువు నందు నమ్మికతోను, ధైర్యముతోను నడువ వలెను.** వాడు ఇంకను దొంగిలించకుండా జాగ్రత్త పడవలెను.

35 వ వచనములో ఈ విధముగా వ్రాయబడినది. **" కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును."** ఆయనలో నీకు గొప్ప బహుమానము ఉన్నది. దేవుని కొరకు నిర్ణయము తీసుకున్నప్పుడెల్ల గొప్ప బహుమానము ఉన్నది. ప్రతీ సారి నిన్ను నీవు ఉపేక్షించుకొని, నీ సిలువ నెత్తికొని ఆయనను వెంబడించినచో (ఆయన పట్ల విధేయత చూపి ఆయన మాట ప్రకారము నడుచుట లేదా ఆయున యందు స్థిరముగా ఉండుట) నీవు గొప్పబహుమానము పొందగలవు. మహిమా కిరీటమును బహుమానము పొందగలవు. ఇది వాడబారనిది.(క్రీస్తు యేసుకు కలిగిన స్వభావమును, మనస్సు)

కొన్నిసార్లు నేను కూడా దేవుని ఈ రీతిగానే ప్రశ్నించేదానను - దేవా ఎంతకాలము? నీవు ఈ సంగతులను తెలియపరచావు, ఇంకెంత కాలము నేను వేచి యుండవలెను? ఇది ఎప్పుడు సంభవించును? ఏది ఏమైనా తండ్రీ, నోవహు దినములలోని ప్రజల వలె నిన్ను నేను విసిగించ ఆశపడుట లేదు. దయచేసి నాకు సహాయము చేయుము. నేను సంశయుము, అవిశ్వాసమును వీడి నీవు నాకు బయలు పరచినదానిని విడిచి పెట్టకుండా ఎప్పుడో జరిగించ గలవు అనే సంతృప్తితో కూడిన నమ్మికలో ఉండక, స్థిర చిత్తముతో నీవు సమస్తమును జరిగించ గల సమర్థుడవని నమ్మునట్లు కృప దయ చేయుము. మనము ఆయునను సమస్తమును జరిగించ గల సమర్థుడని విశ్వసించ వలెను. ఓర్పుతోను, నమ్మికతోను ఆయనలో నడువ వలెను. ఆయున సెలవిచ్చునది, వాగ్ధానము చేసినది ఆయున మాట ప్రకారము జరిగింప బడును.

మన అసహనము, మనలోని ఆత్మ స్థైర్యమును దొంగిలిస్తుంది, పలుమార్లు మనము నరక యాతనలను జీవితములో అనుభవించాము, వాటి గుండా నడిచాము. తన ఓర్పును మన

లో ఆయన కార్య సాధనము చేయు చున్నాడు. దానిని ఆ విధముగానే కొనసాగనిస్తాడు. యేలయనగా ఆయన ఓర్పు అంతము వరకు మనలో నిలుచు నట్లు చేయును. మత్తయి 10:22 లో యేసు ఈలాగు సెలవిచ్చెను. "మీరు నా నామము నిమిత్తము అందరి చేత ద్వేషించ బడుదురు. **అంతము వరకు సహించిన వాడు రక్షించ బడును".** ఆయన నీకు ఇచ్చిన వాగ్ధానములను నీవు విడిచి పెట్టకూడదని ఆశ పడుచున్నాడు. ఆయన నీకు ఇచ్చిన వాగ్ధానములు ఏవో అవి నీకు తెలియును.

హెబ్రీ 10:36 లో ఈ విధముగా వ్రాయబడి ఉంది. **"మీరు దేవుని చిత్తమును నెరవేర్చిన వారై వాగ్ధానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది."** అపొస్తలుడైన పౌలు తన కొరకు బహుమానము ఉన్నదని దాని కోసము నిరీక్షన్తున్నానని తన పరుగు తుదముట్టించ బడినదని చెప్తున్నాడు(2 తిమోతి 4:7). మన యెదుట ఉంచిన పందెపు రంగములో మనము ఓపికతో పరుగెత్తవలెను. అంతము వరకు నిలిచి యుండ వలెను. ఏదీ కూడా నీ పరుగును ఆటంక పరచనీయవద్దు, పందెపు రంగమందు నిష్క్రమించ వద్దు, వెల యెంత అధికమైనప్పటికి దేవుని మీద ఆనుకొని నీ హృదయము, మనస్సు నిబ్బరముగా ఉండవలెను.

హెబ్రీ 10:37-38 వరకు ఈ విధముగా ఉంది. **" ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు ఆలస్యము చేయక వచ్చును. నా యెదుట నీతి మంతులైన వారు విశ్వాస మూలముగా జీవించును గాని అతడు వెనుక తీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోషము ఉండదు."** దేవుడు మనకు చూపించిన దానినుండి మనము వైదొలగిన ప్రతీ సారీ మనయందు ఆయనకు సంతోషము ఉండదు. ప్రభువా నీ కృప నాపై ఉంచుము.

39 వ వచనములో ఈ విధముగా చెప్పబడినది. **"అయితే మనము నశించుటకు వెనుక తీయువారము కాము కాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగిన వారమై యున్నాము"** 38 వ వచనములో వారు తమ స్వచిత్తమును బట్టి వెనుకకు లాగ బడితిరని తెలియ పరచబడినది. మీ స్వంత చిత్తము విషయములో దేవునికి సంతోషము లేదని గ్రహించ వలెను. యేలయనగా పాపమునందు ఆయనకు సంతోషము లేదు. నీలో ఉన్న యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఫలములే దేవునికి సంతోషము నిస్తాయి.

ఏ విధముగా ధైర్యముగా నీవు ఉండగలవు? ఆయన యందు నిలచి యుండుట ద్వారా! నీవు తీగ అయినట్లయితే ద్రాక్షావల్లికి అంటు కట్టబడి ఉంటావు. ఆ ద్రాక్షావల్లి యేసుప్రభువు. తీగ ద్రాక్షావల్లితో నీవు నాకు అవసరం లేదని చెప్పగలదా? తీగె ద్రాక్షావల్లి నుండి నరికి పార వేయబడినట్లయితే అది నశిస్తుంది. నీవు నీ స్వచిత్తాను సారముగా నడచినప్పుడు ద్రాక్షావల్లి నుండి వేరు చేయబడతావు. అనగా క్రీస్తునుండి వేరవుతావు. యోహాను 15:5 లో ప్రభువు ఈ విధముగా సెలవిస్తున్నాడు. " **ఎవడు నాయందు నిలిచియుండునో, నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు."** ఈ కారణమును బట్టే మనము ఆయనలో నిలిచియుండుట నేర్చుకొనవలెను. మనము ఆయనలో నిలిచియుండినట్లయితే దేవుని యందలి నమ్మకము, సారము ఏ విధముగా చెట్టునుండి కొమ్మకు అందుతుందో అదే రీతిగా దేవునియందలి నమ్మకము మనకు అందించబడుతుంది. మనము ఆయన నుండి వేరు పరచబడినప్పుడు విశ్వాస రహితులము అవుతాము. కావున ఆయనయందు నిలిచి యుండుట ద్వారా మనము ఇట్టి ధైర్యము కలిగి యుండగలము. ఆయన స్వరమునకు విధేయత చూపుట కొనసాగించినట్లయితే అనగా ఆయన చెప్పినట్లు మీరు చేయగలిగితే మీ జీవితము మరియు ఆయనతో మీకు ఉన్న సంబంధము దినదిన ప్రవర్ధమానమవుతూ మధురాతి మధురముగా మారగలదు.

39 వ వచనములో **"అయితే మన**

**ము నశించుటకు వెనుకతీయు వారము కాము గాని ఆత్మలను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగిన వారమై యున్నాము.”** మన ప్రాణమును సంపూర్ణముగా దేవుడు తెప్పరిల్ల జేయగలడు అని నమ్ముతాము. నీ ఆత్మ కొరకు, నిన్ను పాపమునుండి రక్షించుటకును మాత్రమే ఆయన రాలేదు. మీ శరీర ప్రాణాత్మల కొరకు ఆయన వచ్చియున్నాడు. మీ ప్రాణము తెప్పరిల్ల చేయబడినప్పుడు శరీరమునకు విమోచన అందించ బడుతుంది. కావుననే దేవుడు బలముగా మీ ఆత్మల యందు క్రియ జరిగించు చున్నాడు.

ఇశ్రాయేలేయులకు ఏమి సంభవించినదో గమనించుదాము. (ఇంకను మనము ఆత్మ స్థైర్యమును గురించెయే మాట్లాడుచూ ఉన్నాము) నిశ్చలత అనేది నీకు తప్పనిసరిగా ఉండవలెనని నేను చెప్పుచున్నాను. యేలయనగా పాతాళ ద్వారములు నీ చుట్టూ తెరువ బడినప్పటికి, నీవు దేవుని యందలి నీకున్న నమ్మకము, సమాధానము పోగొట్టుకొనజాలవు. నీ చుట్టూ ఏమి సంభవించినప్పటికి ఆయన నిన్ను గూర్చి జాగ్రత్త వహించుచున్నాడు, జాగ్రత్త వహించ గలడని నీవు తెలుసుకొన గలవు. నీవు ఎవనిని సేవించుచున్నావో నిన్ను ఎవరు అధికముగా ప్రేమించు చున్నారో నీకు బాగుగా తెలియును. **అది ఆయనే.**

ఇశ్రాయేలీయులు అనేక మారులు ఆయనకు అవిధేయులై విశ్వాస రహితులైరి. హెబ్రీ 3:10 నుండి 13 వచనాలలో ఈ విధముగా వ్రాయబడినది. **“కావున నేను ఆ తరము వారి వలన విసిగి వీరు ఎల్లప్పుడును తమ హృదయ ఆలోచనలలో తప్పిపోవుచున్నారు. నా మార్గములను తెలిసికొనలేదు గనుక నేను కోపముతో ప్రమాణము చేసినప్పుడు వారు విశ్రాంతిలో ప్రవేశించరని చెప్పితిని.** ” సహోదరులారా ఈ మాటలు జాగ్రత్తగా మీరు గైకొనవలెను. ఎవరు మాట గైకొనవలెనని చెప్పుచున్నారు? ఆయనే మనతో సెలవిచ్చుచున్నాడు. “ **సహోదరులారా జీవము గల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసము లేని దుష్ట హృదయము మీలో ఎవని యందైనను ఒక వేళ ఉండునేమో నని జాగ్రత్తగా చూచుకొనుడి.... ప్రతి దినము ఒకనికొరకు ఒకడు బుద్ధి చెప్పుకొనుడి”**మీరు ఒకనినొకడు నిలబెట్టుకొనుచు క్రీస్తులో సరిగా నిర్మించబడవలెనని ఇది నిరంతరము కొనసాగవలెనను ఆయన మనతో సెలవిచ్చుచున్నాడు. ప్రతీ సారీ ప్రోత్సాహక పూర్వకమైన మాటల యొక్క ఆవశ్యకత మీరు యెరుగుదురు. మనము ఏమైయున్నామో, మనము ఎవని యందు ఉన్నామో అన్న విషయము ఒకడు నిరంతరము మనతో పాటు నడుస్తూ హెచ్చరించి నట్లయితే బాగుంటుంది. ఇంకా ఏమి చెప్పబడిందంటే, **“మీ హృదయములను కఠిన పరచకొనకుడని ఆయన చెప్పెను గనుక పాపము వలన కలుగు భ్రమ చేత మీలో ఎవడును కఠిన పరచబడకుండునట్లు నేడు అను సమయము ఉండగానే ప్రతి దినము ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి.”**

నేను దీనిని పరిశీలించి తెలుసుకొన్నాను. ఏమనగా ఒకడు పాపములో కొనసాగినట్లయితే దేవుని పట్ల అతని హృదయము కఠిన పరచబడి చల్లారిపోతుంది. మనందరి విషయంలో ఇది సత్యమై ఉన్నది. శరీరాను సంభంధమైన మనస్సు పాపమునకు దారి తీస్తుంది. పాపము దేవునిపై మనకున్న మొదటి ప్రేమను తొలగిస్తుంది. ఈ మధ్యనే ఒక స్త్రీతో మాట్లాడుచుండగా ఆమె ఈ సంగతులను తెలియ పరచింది. ఆమెలో భయాందోళనలు అధికముగా ఉన్నాయి. ప్రభువులో నడుచుట కూడా భయమే. ఆమె ఒక నులివెచ్చని క్రైస్తవురాలు. నులి వెచ్చని స్థితి ఆమె హృదయమందు ఉన్నదని తెలియచేసింది. అయితే ఇటువంటి గ్రహింపు లేకుండా ఉన్నవారు అనేకమంది మనకు కనిపిస్తూ ఉంటారు. దేవునితో మీ సంబంధము విషయంలో అంతంత మాత్రముగా ఉన్నవారు నులివెచ్చని స్థితిలోనికి వెళతారు. ప్రకటన 3:15-16 లో ప్రభువు ఈ విధముగా తెలియచేస్తున్నాడు. **“నీ క్రియలను నేను ఎరుగుదును, నీవు చ**

**ల్లగానైనను వెచ్చగానైననూ లేవు. నీవు చల్లగానైనను, వెచ్చగానైనను ఉండిన వేలు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండక నులివెచ్చగా ఉన్నావు. గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మి వేయ నుద్దేశించుచున్నాను."** ఆయన విషయములో మీరు చల్లగానైనను వెచ్చగానైను ఉండవచ్చేమోగాని, నులివెచ్చని స్థితిలో ఉండకూడదని సెలవిస్తున్నాడు. వాస్తవమునకు అగ్నివంటి ఆశక్తి కలిగి ఉండవలెనని ఆశించుచున్నాడు.

ప్రభువు మనలో కొందరిని ఆయన రాజ్యమునకు పిలిచినప్పుడు మీరు ఆనంద భరితులై, అగ్ని వంటి తీవ్రతతో సభలకు వెళ్ళకుండా కూడా దేవునిలో గడిపారు. సభలకు త్వరితముగా వచ్చి , ప్రతీ సభకు హాజరై, దేవుని కొరకు త్వరగా వాడబడవలెనని తీవ్రముగా ఆశించేవారు. పది లేక పదిహేను సంవత్సరాలు ఎంతో కొంత దేవుని పని చేసిన తరువాత సేద తీరిన వారై, ఆశక్తి విషయంలో మాంద్యులై, మీ ద్వారా జరిగిస్తున్న కార్యములయందు ఆశక్తి సగము తగ్గి, ఆయునతో సంభంధము కూడా సగము తగ్గి ఉండుట నేను గమనించాను. సుఖములో పడి దేనినైతే ఎంత ఆశక్తితో చేశారో దానిని ఇప్పుడు యాంత్రికముగా చేయుచున్నారు. ప్రతీ పనిని మీరు యిచ్ఛయించినట్లే జరిగించు చున్నారు.

ప్రతీ దినము మనము నీటిని త్రాగినట్లుగానే దేవుడు మనకు అనుగ్రహించిన వాటినన్నిటిని, ఆయన పిలుపును యధేశ్చగానే జరిగించు చున్నాము. మనము నులి వెచ్చని స్థితిలోనికే చేరుకుంటాము. (అర్ధాంగీకారము,నిర్జీవము ,భారముగా పనిచేయుట, బద్దకము, చల్లారిన స్థితి, హృదయములో, మనసులో ఆశక్తి లేకపోవుట, ఆత్మయందు తీవ్రత లేకపోవుట) దేవుని పట్ల దేవుని కార్యము పట్ల ఆశక్తి సన్నగిల్లుతుంది. ఆయనచేత వాడబడాలని ఆయనలో మరింత లోతునకు చేరాలని ఆశక్తితో వెదికేవారముగా ఉండము. మనలో ఆయున పట్ల అగ్నివంటి తీవ్రత ఉండవలెనని ఆయున ఆశించు చున్నాడు. తక్కువ దానికి సంతృప్తి చెంది సభ జీవితమునకు అలవాటు పడుట ఆయనకు ఇష్టం ఉండదు. ఆయనతో మనకు కలిగిన సంబంధము విషయములో మనము ఎక్కడ ఉన్నాము. ఎల్లప్పుడును ఆయనను గూర్చి ఇంకా అనేక సంగతులు తెలుసుకొనవలెననే కోరిక లోతుగా, అత్యంత సన్నిహితముగా మెలగి తండ్రి, కుమారుడు ఏకమై యున్నలాగున ఆయనతో ఐఖ్య పరచబడిన వారమై యుండవలెను.

హెబ్రీ 3:14-15 లో ఈ విధముగా వ్రాయబడింది. **" ఏలయనగా మొదటినుండి మనకున్న ధృఢ విశ్వాసము అంతము మట్టుకు గట్టిగా చేపట్టిన యెడలనే క్రీస్తులో పాలివారమై యుందుము."** మనలను ప్రోత్సాహపరుస్తూ మీరు క్రీస్తులో పాలివారై యున్నారు అని సెలవియ్యబడినది. మనద్వారా, మనలో సంపూర్ణముగా క్రీస్తు ప్రత్యక్షపరచబడుట అని అర్ధము. ఇది ఏ సమయములో నైనా సంభవించ వచ్చు. తండ్రి మాత్రమే కాలములను ఎరిగిన వాడు. ఆయన మనలను సిద్ధముగా ఉండమని సెలవిచ్చెను. మీరు హృదయములను సిద్ధ పరచుకొనుడి. తలుపు మూయబడును. ఆయనకు సమయము నిర్ణయించ బడినది. మనము అనుకున్నదాని కన్న సమీపముగా ఆయన రాజ్యము ఉన్నది. అనేక సంగతులు ఆయన మనకు సెలవిచ్చెను. కాబట్టి వాటిని ఎరుగక యున్నామని చెప్పజాలము. బుద్ధిగల ఐదుగురు కన్యకలవలె మనముండ వలెనని సెలవిచ్చెను. మన దీపములు వెలుగు చుండవలెను.తండ్రి నిర్ణయించిన కాలము పరిపూర్ణమైనప్పుడు కనురెప్ప పాటులోనే ఆయున సెలవిచ్చిన వాటినన్నిటిని జరిగించును. చాలా త్వరితముగా ఇవి జరుగును. పిలువ బడినవారు అనేకులు నమ్మకమైన వారుగా, సత్యసంబంధులుగా ఎంచబడి కొద్దిమందిగా ఉన్నారు. **క్రీస్తులో పాలిబాగస్తులై యుండుటకు మీరు నిర్ణయించబడ్డారు.** దేవుని కుమారులు

**దేవుని జనతైక కుమారునితో నిలువబడి ఆయనతో ఐక్యపరచబడి యున్నారు. వారు ఏకముగా నిలువబడి తండ్రి ప్రత్యక్షతను కనుబరచు చున్నారు. సృష్టి ఆయన మహిమను వీరి ద్వారా చూచును. సృష్టికి ఆయన విడుదల దయచేయును.**

**14 వ వచనములోని ఐతే అను మాటను పరిశీలించి నట్లయితే** మనము విధేయులమై ఆయనతో అంతము వరకు నిలబడవలెనను నియమమును స్పష్టము చేయు చున్నది. అది ఈ విధముగా చెప్పుచున్నది. **" ఏలయనగా మొదటి నుండి మనకున్న ధృఢ విశ్వాసమును అంతము మట్టుకు గట్టిగా చేపట్టిన యెడలనే క్రీస్తులో పాలివారమై యుందుము."** నీవు రక్షణ పొందిన తొలి దినాలలో ఆయన యెడల నీకున్న ధృఢ విశ్వాసము, ఆత్మ యందు అగ్ని వంటి తీవ్రత కలిగిన ఆ అనుభవాలను జ్ఞాపకము చేసికొనుము. నీవు నమ్మిన దానిని గట్టిగా పట్టుకొనుము. ఏదీ కూడా దానినుండి తొలగకుండా చూచు కొనుము. ఏమి సంభవించినప్పటికిని మనలో మండుచున్న ఆ అగ్ని, అగ్నియొక్క తీవ్రత మరియు కాంతి తగ్గకుండునట్లు జాగ్రత్త పడవలెను. ప్రకృతి పరంగా కూడా అగ్ని నిరంతరము మండుచూ ఉండటానికి తగిన పరిశ్రమ మనము జరిగించవలసి ఉంటుంది. నిప్పు అంటించినంత మాత్రాన అది నిరంతరము మండగలదని ఆశించడం భ్రమ అవుతుంది. దానికి తైలము పోయవలెను. ఎండిన కొమ్మలు, దూలములు కట్టెలుగా చీల్చి అగ్నిలో వేయవలెను. అట్లు చేయని యెడల అగ్ని చల్లారి తుదకు ఆరిపోవును.

దేవుడు మిమ్ములను చెట్లుగాను, వాటి కొమ్మలుగాను సంబోధిస్తున్నాడు. రోమా 12:1 లో ఈ విధముగా చెప్పబడినది. **" కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్ములను బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది."** మనమే ఇందనమై యున్నాము. ఆయన అగ్నియై యున్నాడు. మనము మంట తీవ్రత తగ్గకుండునట్లు పానార్పణముగా పోయబడవలెను. ప్రభువుతో మనకున్న ప్రేమానుబంధములు నిత్యము శోభిల్లునట్లు పానార్పణముగా పోయబడుట అవసరము. మనలను ఎన్నడును విడువను ఎడబాయను అని ఆయన మనతో వాగ్ధానము చేసెను. కొన్నిసార్లు మనము ఆయనను విడుచుట వలన మన హృదయములు కఠినమై మనలో మండుచున్న అగ్ని, ఆయన పట్ల మనకున్న అనురాగము కాంతి హీనమై చల్లారుట జరుగుచున్నది. అగ్ని వలె మనము రగులుచూ ఉండవలెను. మన పట్ల ఆయన ప్రేమను అభివృద్ధి చెందనివ్వ వలెను. మన శరీరమును సజీవ యాగముగా ఆయనకు అర్పించ వలెను. మన స్వచిత్తమును ఆయన చిత్తమునకు లోబరచవలెను. అనగా స్వచిత్తమును అగ్నిలో వేసి దహించ బడునట్లు చూడవలెను. అయితే ప్రారంభము నుండి మనకున్న ధృఢ విశ్వాసమును గట్టిగా పట్టుకొన్నట్లయితే అంతము వరకు ఆయనలో స్థిరముగా కొనసాగినట్లయితే మనము యుక్తమైన పరిచర్య చేయుచున్నాము. అనగా ఆయన చిత్తమును నెరవేర్చు చున్నాము. కావున రెప్పపాటులో మనకొరకు దాచబడిన బహుమానము పొందగలము.

అలాగు కాకుండా హృదయ కాఠిన్యముతోను, తిరుగుబాటు స్వభావము( ఈ స్థితి మన జీవితములో ఏదో ఒక సమయములో గాని లేదా అరుదుగా గాని సంభవిస్తుంది) వలన మొదటిలో మనకున్న ధృఢ విశ్వాసము, దేవుని యందలి ఆత్మ తీవ్రత తగ్గుటమొదలై చివరకు చచ్చిన స్థితికి చేరుతుంది. దేవుడు ప్రారంభంలో మనకున్న ఈ శ్రేష్ఠమైన స్థితి మనయందు కొనసాగాలని ఆయన కోరుచున్నాడు. ఆయన యందు ధృఢ విశ్వాసము గట్టిగా పట్టుకొన వలెను. ఇది మన జీవిత విధానము అయి ఉండవలెను. అంతము వరకు ఈ స్థితి కొనసాగ వలెను.

మరొక విషయమును నేను మీకు తెలియ పరచ నాశించుచున్నాను. అది వినుటకు మీకు కఠినముగా అగుపించవచ్చు. అయితే మీకు ఏమి తెలుసు? ఉన్నది ఉన్నట్లుగా నేను మీకు చెప్పుచున్నాను. కొద్దిమంది దేవుని కుమారులు అనబడిన వారు దేవుని పట్ల వారికుండ వలసిన భయము మరియు గౌరవము కనపరచుట లేదు. కారణము ఏమనగా నిజముగా ఆయన యందు భయభక్తులు కలిగి ఉన్నట్లయితే, సారి సారికి అవే తప్పులు చేయలేరు. ఆయన తాను ఏమైయున్నానని చెప్పుచున్నాడో అది నిజమని నీవు నమ్మిన యెడల ఆయన ఏమి చెప్పుచున్నాడో అది అయి ఉన్నయెడల ఇప్పటి సామీప్యత కన్న మరింత సామీప్యతలోనికి మనము వెళ్ళ వలసి ఉన్నది. ఆయన కొరకు మనము ఎల్లప్పుడును మండే వారముగా ఉండాలి.

సామెతలు 14:26 లో ఈ విధముగా చెప్పబడినది. **"యెహోవాయందు భయ భక్తులు కలిగి యుండుట గొప్ప ధైర్యమును పుట్టించును, అట్టి వారి పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు."** అట్టి ధైర్యము కలిగిన ప్రతీ వ్యక్తి ఆయన యెడల భయము కలిగి ఉంటాడు. మంచిది! భయము అనగా నేమి? గౌరవము, ఆయన మహోన్నతుడని గౌరవించ వలెను. ఆయన చెప్పినది కేవలము సత్యమని నమ్మవలెను. ఆయన ప్రేమ అయి ఉన్నాడని, ఆయన సంతోషమై ఉన్నాడని మనము యథార్ధవరులమై సమృద్ధియైన జీవమును కలిగి యుండ వలెనని మాత్రమే ఆశించు చున్నాడని గ్రహించి ఆయన యందు భయ భక్తులు కలిగి యుండవలెను. పరిశుద్ధాత్మ యందలి సంతోషము, సమాధానము, దేవుని రాజ్యములో స్వేచ్ఛా స్వాతంత్ర్యములతో కూడిన జీవితము, ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఆయన యందు పాలివారమగుట, వీటినన్నిటిని ఆయన మనయొద్దకు తీసుకు వచ్చుచున్నాడు. ఇదే మానవాళికి శుభ సందేశము.

ఆయనలో మనలను ఈ స్థానమునకు తీసుకొని రావలెనని మనలో యేలుబడి చేయుచున్న ఇతర రాజ్యములను అధికారములను, అంధకార శక్తులను తుత్తునీయులుగా చేయుటకు ఉపక్రమించాడు. ఎఫెసీ 6:12 "ప్రతి కూల ఆలోచన, ప్రతీ అబద్దము, భావన, ఆలోచన, సిద్ధాంతము, బోధ దేవునికి, వాక్యమునకు, ఆత్మకు విరుద్ధమైన దానిని ఆయన సంధించి దహించు చున్నాడు. దేవుని యందలి ధృఢ విశ్వాసము కలిగిన మన జీవితమునకు అడ్డంకిగా ఉండే ప్రతీ నమ్మకము పెరికివేయబడి దహించ బడవలెను. ఆయనలో మనకు సిద్ధపరచబడిన జీవితమును ఇవి దొంగిలించు చున్నవి.మనము నిజముగా ఆయనను గౌరవించినట్లయితే శోధన ఎంత తీవ్రముగా మనకు ఎదురైనప్పటికీ దానికి మనము లొంగము.

ప్రభువులో నా జీవితపు తొలి దినములలో నేను ఏదైనా తప్పిదము చేసినట్లయితే, ఏదైనా సభకం వెళ్ళేముందు నన్ను నేను శిక్షించు కొనేదానను. నేను వెళ్ళలేను అని నాకు నేను చెప్పుకొనే దానను. వాస్తవమునకు నా ఉద్ధేశ్యము- నా విశ్వాసమును పోగొట్టుకొంటిని గనుక దేవుని వాక్యమును విత్తుటకు నాకు ధైర్యము చాలుటలేదు. దేవుని పట్ల అవిధేయత కలిగియున్నట్లయితే ధృఢ విశ్వాసమును కోల్పోగలము. అయితే నేను మరొకటి నేర్చుకొని యున్నాను . అది ఏమనగా అట్టి అపరాధ భావనలోను, నన్ను నేను నిందుంచుకొనుటలోను ఎక్కువ కాలము కొనసాగకూడదు. నన్ను నేను శిక్షించుకొని వ్యతిరేఖ భావముతో కొనసాగుటకు బదులుగా ఆయన యొద్దకు వెళ్లి సాగిలపడి పశ్చాత్తాపపడుటకు నేర్చుకొని యున్నాను.(ఆయన నా తండ్రి గనుక) నా అంతరంగములో ఉన్న ఆయనకు సంబంధించి నాకును ఆయనకు మధ్య ఏర్పడిన ఈ దుస్థితిని వెంటనే సరిచేసుకొన ప్రయత్నము చేసేదాన్ని. ఈలాగు నేను వెను వెంటనే చేయుట వలన ఆయన పరిచర్యలో నాకు ఉండవలసిన ధృఢ విశ్వాసము తిరిగిసంపాదించుట జరిగేది.

కొన్ని కఠినమైన పాఠముల తరువాత ఆయన యందలి నమ్మకమునకు అవతల ఉన్న ప్రపంచమును నీవు ఇష్టపడవు. వాస్తవమునకు ఆయనది కాని రాజ్యమును నీవు అసహ్యించుకుంటావు. భయములు, విచారములు ఆందోళనలు, అపరాధ భావన ఇవి మనసులోని నరకము యొక్క ప్రతినిధులు. అందువలన అవి ఏవి నా మనసులో తిష్ట వేసుకుని ఉండుట నాకిష్టము లేదు. దేవుని యందు మనకు గల ధృఢ విశ్వాసమును మరియు సమాధానమును హరించు తప్పులు మనము ప్రతీ సారి జరిగించుట మంచిది కాదు. దేవుని పట్ల నీ హృదయము కఠిన పరచబడినట్లయితే ఆయన కొరకు సంపాదించిన ప్రజలను నీవు ఎంత మాత్రమును ప్రేమించ లేవు. దీనిని ఆయన కోరుకొనడు. అది ఆయన స్వభావము కాదు. అంతేకాకుండా నీవు ప్రేమ రహితజీవితం కొరకు సృజింపబడలేదు. ఆయన వలె మనము ఉండాలని ఆయనే మన ధైర్యము కావలెనని మనము రూపింపబడి ఉన్నాము.

నవీన ప్రపంచంలో ప్రజా జీవనం, డబ్బు మరియు క్రెడిట్ కార్డులతో ముడిపడి ఉన్నది. అవి తప్ప మరి దేనిని వారు విశ్వసించ గలిగేటట్లు కనిపించుట లేదు. కొంతమంది తమ నమ్మకమును ఇతరుల మీద ఉంచుతారు. వారు విశ్వసించిన రాజ్యములు కుప్ప కూలినప్పుడు తీవ్రమైన నష్టమును ఎదుర్కొన్నారు. దేనిమీదనైన, ఎవరిమీదనైన నమ్మకము మనము ఉంచినప్పుడు వారు తప్పనిసరిగా మనలను కృంగ దీయగలరు. ఏలయనగా మనలాగే వారును పైన చెప్పబడిన వాటిని దేవుళ్ళుగా ఎంచుకున్నారు. దేవుడు స్టాక్ మార్కెట్‌ను కుప్పకూల్చినప్పుడు అమెరికా దేశమునకు, ప్రపంచమునకు ఊహకందని గొప్ప విపత్తు జరుగుతుందని అనుకొన్నాను. ప్రభువా మామీద కృప చూపినందుకు మీకు వందనములు. దేవుడు మాపైన తప్పక కృప చూపెను. ఎందుకనగా మా నమ్మిక, మా ధృఢ విశ్వాసము ఆయనయందే ఉన్నవి.

సామెతలు 14:26 లో ఈ విధముగా వ్రాయబడినది. **“యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుట బహు ధైర్యము పుట్టించును అట్టి వారి పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు.”** ఈవాక్యము నాకు దేవుడు చూపించినపుడు గొప్ప సంతోషము నా హృదయములో కలిగినది. దేవునివి కాని ఇతర రాజ్యములను గూర్చి ఈ వాక్యము చక్కగా తెలియ పరుస్తుంది. వాటిపైన నమ్మిక యుంచిన ప్రజల స్థితిని ఇది తెలియు చేస్తుంది. అనేకమైన ఆలోచనలు మన మనసులను తాకుతున్నప్పుడు వాటికి జవాబు చెప్పవలెనన్న, **క్రీస్తులో మనము ఏమైయున్నామో ఎరగుట అవసరము**. యెహోవా యందలి భయము నిష్కళంకమైనది, పవిత్రమైనది.

కీర్తనలు 111:10 లో ఈ విధముగా వ్రాయబడినది. **“యెహోవా యందలి భయము జ్ఞానమునకు మూలము. ఆయన శాశనములను అనుసరించు వారందరు మంచి వివేకము గల వారు”** యోహాను 14:15 లో ప్రభువు ఈలాగు సెలవిస్తున్నాడు, (“ మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు”) **ఆయనకు నిత్యము స్తోత్రము కలుగుచున్నది.** సామెతలు 9:10 ఈ విధముగా చెప్తుంది. **“యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము. పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము.”**

దీనిని మీరు ఈ విధముగా అవగాహన చేసుకున్నట్లయితే జీవితపు నడక అంతటిలో మీరు దారి తొలగకుండా ఆయనతో కొనసాగగలరు. ఆయనతో మీకు కలిగిన లోతైన అనుభవమును బట్టి జ్ఞానము, తెలివి మరియు అవగాహన అధికమవుతాయి. దేవుని మాట కేవలముసత్యమని తెలుసుకొనుట ద్వారా ఇవి మనకు సంప్రాప్తమవుతాయి. యెహోవాయందు భయమే జ్ఞానమునకు మూలము. దేవుని భయములో మనము నడచినపుడు క్రీస్తుతో ఐఖ్య సంబంధ

ము కలిగినప్పుడు ఆయన మన హృదయమును మనసును తన జ్ఞానముతో నింపును. తద్వారా దేవుని యందలి ధృఢ విశ్వాసమునందు బలముగా నడచే స్థితికి తీసుకొని రాబడతాము.

కీర్తనలు 19:9-14 లో ఈ విధముగా వ్రాయబడి ఉన్నది. " **యెహోవా యందలి భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి, అవి బంగారు కంటెను, విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి. తేనె కంటెను జుంటి తేనె ధారల కంటెను మధురమైనది. వాటివలన నీ సేవకుడు హెచ్చరిక నొందును."** దేవుని భయము వలన ఆయన వాక్యము మనలను హెచ్చరించిన దానిని బట్టి వాటిని గైకొనుట వలన గొప్ప లాభము కలుగును. **" తన పొరపాటును కనుగొనగల వాడెవడు? నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషిగా తీర్చుము. దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము. వాటిని నన్ను ఏలనియ్యకుము. అప్పుడు నేను యధార్ధవంతుడనై అధిక ద్రోహము చేయకుండా నిందారహితుడ నగుదును.''** నా మీద ఆదిపత్యము వహించు చున్న పాపము విషయమై నేను అలసియున్నాను. ఇవి ఏవియు నామీద ఆదిపత్యము చేయకుండా నన్ను రక్షించుము. ఏలయనగా అప్పుడు నేను యధార్ధవరుడనై నిందా రహితుడనగుదును. దేవుని భయముతో నీవు నడచినప్పుడు నీ నడక అంతటిలోను యధార్ధపరుడువుగా ఉందువు. ఈ విధముగా చేయట వలన నిజమైన విశ్వాసములో నీవు నడువగలవు. యెహోవా నా ఆశ్రయ దుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలను నా హృదయ ధ్యానములును నీ దృష్టికి అంగీకారము లగును గాక!

సామెతలు 25:19 లో ఈ విధముగా వ్రాయబడినది. **" శ్రమ కాలములో విశ్వాస ఘాతకుని ఆశ్రయించుట విరిగిన పళ్ళతోను, కీలు వసలిని కాలుతోను సమానము.''** పై వచనములో చెప్పబడినట్లుగా దేవునికి కొంతమంది విశ్వాస ఘాతకులైన కుమారులు ఉన్నారు. పరిచర్య ప్రారంభములో జరిగిన సంఘటనలు అనుభవ పూర్వకమైన జ్ఞానమును కలిగించాయి. నేను ఎవరి మీద నమ్మిక యుంచి అనుకొనవలెనో నేర్చుకొన వలసి వచ్చినది. కొంతమంది సహోదరులు ఈ విధముగా చెప్తారు. నిశ్చయముగా నేను దీనిని చేస్తాను. మీరు నన్ను నమ్మవచ్చును అని. సమయము వచ్చినప్పుడు వారు మనకు కనిపించనే కనిపించరు. వారు అన్నమాటను నెరవేర్చరు. వారు చెప్పేమాటలను బట్టి ఎవరు మీద మీరు ఆనుకొన వచ్చునో తెలుసుకోవడానికి ఎక్కువ సమయము కేటాయించాలి. విశ్వాస ఘాతకుడైన మనుష్యుడు విరిగిన పళ్ళతోను, కీలు వసలిన కాలుతోను సమానము. మరొక రీతిగా చెప్పాలంటే అతనిది వంకర నడక. ఇది వారి గుణములను, వారు ఏమైయున్నారో అనే దానిని తెలియచేస్తుంది.

సామెతలు 3:25-26 లో ఈ విధముగా వ్రాయబడి ఉంది. **"అకస్మికంగా భయము కలిగినప్పుడు దుర్మార్గులకు నాశనము వచ్చినప్పుడు నీవు భయపడవద్దు. యెహోవా నీకు ఆధారమగును. నీ కాలు చిక్కబడకుండు నట్లు ఆయన నిన్ను కాపాడును".** యాంప్లిఫైడ్ బైబిలు లో అదే వాక్యము ఈ విధముగా వివరించబడినది. **"అకస్మికంగా కలుగు భయమును బట్టి నీవు భయ పడవద్దు, దిగులు పడవద్దు".** మా దేశములో అకస్మాత్తుగా సంభవించు భయములు ఉండవచ్చు లేదా ప్రపంచములోని ఏ ప్రాంతములోనైనా అటువంటివి జరగవచ్చు. అయితే ప్రభువు ఈ విధముగా సెలవిచ్చుచున్నాడు. **"ఆకస్మికముగా భయములు కలుగునప్పుడు , దుర్మార్గులకు నాశనము వచ్చునప్పుడు నీవు భయపడవద్దు."** ధైర్యము ఎలా సంపాదించు కోవాలో నీకు తెలుసా? నీ మార్గములో అలజడులు రేపుట వలన మరొక మా

ర్గము లేకుండాచేయుట వలన నీలో ఉన్న ధృఢ విశ్వాసము బలాభివృద్ధి చెందును. ప్రభువులో నీవు బలముగా ఉన్నట్లయితే **" అకస్మికముగా భయములు కలుగునప్పుడు, దుర్మార్గులకు నాశనము వచ్చునప్పుడు నీవు భయపడవద్దు. యెహోవా నీకు ఆధారమగును. నీ కాలు చిక్కబడకుండు నట్లు ఆయన నిన్ను కాపాడును."** ఈ వాక్యము గుర్తు పెట్టుకొని దానిని మనస్సు నందు భద్రము చేసుకొన వలెను. అకస్మికముగా భయము గాని మరి యేదైనా సంభవించినట్లయితే పై వాక్యము ధ్యానించ వలెను. నీవు భీతి చెంది ధైర్యము చెడుట దేవునికి ఇష్టము కాదు. మరల ఆయన ఈ విధముగా చెప్పుచున్నాడు. "యెహోవా నాకు ఆధారమగును. నా కాలు చిక్కబడ కుండునట్లు ఆయన కాపాడును". ఈ వాక్యము బాగుగా జ్ఞాపకముంచుకొనుము. దేవుడు ఎంతో మంచివాడు. మీరేమంటారు?

కీర్తనలు 118:8 లో యాంప్లిఫైడ్ బైబిలులో ఈ విధముగా వ్రాయ బడింది. **"మనుష్యులను నమ్ముకొనుట కంటె యెహోవాను నమ్ముకొని ఆయనను ఆశ్రయించుట మేలు."** ఇది సత్యము కాదా?

మీ మనస్సులో సమాధానము కలిగి యుండుట వలన మీకు గొప్ప ధైర్యము కలిగి యుండురు. ఫిలిప్పీ 4:4-7 లో ఈ విధముగా ఉంది. **ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి."** దేవుని వాక్యము మీరు ఎల్లప్పుడు ఆనందించ వలెనని చెప్పుచున్నది. దీనిని ఎల్లప్పుడు మనము జరిగించము. ఔనా , కాదా? కొన్నిసార్లు మనము సమస్యలలో చిక్కబడినప్పుడు మన సహజ నేత్రములతో పరిస్థితిని, సమస్యను దృష్టియుంచుతాము. అయితే ప్రార్ధన మరియు స్తుతులతో దేవుని చేరము. పరిస్థితులను బట్టి మనము మతి చలించిన వారముగా ఉంటాము. (దేవుని నుండి దూరమై, ధైర్యమును, సమాధానమును, బలమును, ఆశ్రయమును, వమోచనమును మరచి పోతాము). మన చేతలు శత్రు రాకకు తలుపు తెరచును. శోధకుడు మనలను అనేక ప్రతికూల ఆలోచనలతో గలిబిలి చేసి సమాధానమును, నమ్మికను పోగొట్టుకొనేలా చేస్తాడు.

ఫిలిప్పీ 4:5-6 లో ఈ విధముగా ఉన్నది. **" మీ సహనమును సకల జనులకు తెలియబడ నియ్యుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనిని గూర్చియు చింత పడకుడి గాని ప్రతివిషయములోను ప్రార్ధనా విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియచేయుడి.** మీ ధృఢ విశ్వాసమును వదిల పరచుకొనుటకు మీరు ప్రార్ధనలో ఎక్కువ గడపవలెను. ఈ విధముగా చేసినప్పుడు మీ హృదయములో దేవుని సమాధానము నింపబడి నీకున్న విశ్వాసమును దొంగిలించుటకు ప్రయత్నించు ప్రతీ ఆలోచనలను వ్యర్ధము చేయును. ప్రార్ధన చేయుట అనగా మీ విన్నపములను కృతజ్ఞతా పూర్వకముగా దేవునికి తెలియ జేయుటయై యున్నది. దానికి సమాధానముగా నీ హృదయములో తన సమాధానము నింపును. **"సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకు మీ తలంపులకు కావలి యుండును."**

దేవుని యందలి భయముతో మీరు ఆయనను సమీపించి నప్పుడు ఆనందముతో మీ విన్నపములను కృతజ్ఞతా పూర్వకముగా ఆయనకు తెలియ పరచినప్పుడు మీ హృదయములో ఆయన సమస్త జ్ఞానమునకు మించిన అనగా స్వభావికముగా నీకు కలిగిన అవగాహన మరియు మీ ప్రశ్నలకు అతీతముగా మీ మనస్సులో తన సమాధానమును నింపును. ప్రభువైన యేసుక్రీస్తులో మీరు ధైర్యము కలిగియుండుటకును, ఆయన సమాధానము ద్వారా మీ హృదయములోను మనస్సులోను నెమ్మది పుట్టించును.

ఫిలిప్పీ 4:7లో వ్రాయబడిన దానిని జాగ్రత్తగా గమనించ వలెను. **"సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకు మీ తలంపులకు**

**కావలి యుండును."** మీ స్వంత శక్తిని బట్టి ఇది జరగదు గాని ప్రభువైన క్రీస్తు ద్వారా ఇది జరిగించ బడును. దీనిని చేయుచున్నవాడు ఆయనే. నీ విశ్వాసమునకు ఆయన మూలము మాత్రమే కాకుండా దానికి కర్తయై యున్నాడు. ఇది సమస్త సృష్టి లోను ప్రత్యక్షపరచ బడి యున్నది. ఆత్మస్థైర్యము అనగా నమ్మిక యుంచుట, విశ్వాసముంచుట, పూర్ణ హృదయముతో దేవునితో నడచుటయై యున్నది. తండ్రి చిత్తమును నెరవేర్చుట ద్వారా దీనిని పొంద గలము. మీరు తండ్రికి మీ మనవులను తెలియ పరచినప్పుడు మీ ఇరువురి మధ్య సంభాషణ జరుగును. ఆయన మీ కిచ్చినది ధైర్యము, ప్రేమ, వాత్సల్యము, కృప, బలము, శక్తి, అధికారము, సమాధానము, జ్ఞానము మరియు అవగాహన. మీరు విశ్వాసము నందు స్థిరమైన విశ్వాసము కలిగి అంతము వరకు కొనసాగ వలెనని కోరుచున్నాడు.

యెషయా 30:15 లో యాంప్లిఫైడ్ బైబిల్‌లో ఈ విధముగా వ్రాయుబడింది. **"ప్రభువును, ఇశ్రాయేయేలీయుల పరిశుద్ధ దేవుడు ఈ లాగు సెలవిచ్చుచున్నాడు. మీరు మరలి వచ్చి ఊరకుండిన యెడల రక్షింపబడుదురు. మీరు ఊరకుండి నమ్ముకొనుట వలన మీకు బలము కలుగును"**. మీ మనస్సులో ఊరకుండి దేవుని యందు నమ్మిక యుంచుట వలన మీకు బలము కలుగును. కొన్నిసార్లు మీ శరీరముల యందు రోగములు ఉండుటకు ఆయన అనుమతినిస్తాడు. దానికి ఉదాహరణ నేనే. నా వెన్నులో ఉన్న బాధను బట్టి నేను ఎలుగెత్తి ఆయనకు మొఱ్ఱ పెట్టేదానను. ఆయన కొంచెము ఉపశమనమును అనుగ్రహించేవాడు. నేను ఉండవలసిన దానికన్న ఎక్కువ బలముగల దానిగా ఆయన చేసియున్నాడు. ఆయన నా పట్ల జరిగించిన దానినంతటిని బట్టి ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించు చున్నాను. ఇప్పటికి నేను అప్పుడప్పుడు శరీరంలో నొప్పులకు గురి అవుతూ ఉంటాను. ప్రభువుకు నేను ఎలుగెత్తి ప్రార్థించినప్పుడు అపొస్తలుడైన పౌలు మాదిరిగానే ఆయన నాతో " నాకృప నీకు చాలును, నా బలహీనతల యందు ఆయన బలము పరిపూర్ణమగును. నీవు ఎప్పుడయితే బలహీనముగా ఉంటావో అప్పుడు నీ యందు నేను బలవంతుడనగుదును అని ఆయన చెప్పెను."

తన బలహీనతల యందు ఆనందించు స్థితికి అపొస్తలుడైన పౌలు చివరిగా చేరుకొనుట మనము గమనించ వచ్చును. శ్రమయైనను, వస్త్రహీనత యైనను, ఉపద్రవ మైనను ఆయన సంతోషమును ఆపలేవు. ఎందుకనగా వాటి ద్వారానే తనకు ఆత్మాభిషేకము అందుతుండేది. 2 కొరింథీ 12:9-10 వచనములలో పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు. **" అందుకు నా కృప నీకు చాలును. బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమగు చున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నా మీద నిలచి యుండు నిమిత్తము విశేషముగా నా బలహీనతల యందే బహు సంతోషముగా అతిశయ పడుదును."** ప్రభువు కోసం శ్రమలు అనుభవిస్తున్నప్పుడు మీరు ఎక్కువ అభిషేకము పొందుకోగలరు. ఏలయనగా శ్రమ పరచ బడునప్పుడు శరీరేశ్చల విషయములో మీరు నిర్జీవ స్థితికి చేరుదురు. మీరు నిర్జీవ స్థితికి చేరుకొలది ఆత్మ మీ యందు బలము పొందును. మీరు ఎంత ఎక్కువగా ఆయనతో ఐఖ్యత కలిగి యుందురో దానికి తగిన నిష్పత్తిలో బలమును శక్తిని అదనముగా పొందుదురు. యేసుక్రీస్తు జీవము మీలో ఉన్న మరణమును మ్రింగి వేయును. మీ బలహీనతల యందు దేవుడు మీలో బలవంతుడుగా కనబడు చున్నాడు. మీరు బలహీన మైనప్పుడు ఆయన బలము మీలోను, మీ ద్వారాను ప్రత్యక్షపరచ బడుచున్నది. లోకరీత్యా ఆలోచించినట్లయితే చీకటి ఎంత అధికముగా ఉంటే క్రొవ్వొత్తి కాంతి అంత స్పష్టముగా కనిపించును. కాంతి ఎంత ఎక్కువగా ఉంటే చీకటి అంత అధికముగా పారద్రోల బడుతుంది.

మీ బలహీనతల ద్వారా దేవుడు బలవంతునిగా చేయ బడుచున్నాడు.

యేసుక్రీస్తు కొరకు మీరు శ్రమ అనుభవించిన కొలది ఆయనతో మీకున్న ఐఖ్యత పెరుగుచుండుట చేత మీ మీద ఆయన అభిషేకము పెరిగి మీరు ఎక్కువ శక్తి గల వారుగా ఉందురు. బాప్తిస్మమిచ్చు యోహాను యోహాను 3:33 లో ఈ విధముగా చెప్పుచున్నాడు. **" ఆయన హెచ్చవలసి యున్నది, నేను తగ్గ వలసియున్నది.** లూకా 7:28 లో యేసుప్రభువు బాప్తీస్మమిచ్చు యోహాను అభిషేకమును గుర్తించిన వాడై, ఆయన త్యాగము, మరియు తన కొరకు అతడు పొందిన శ్రమను బట్టి ఈ విధముగా తెలియం చేయు చున్నాడు. **" స్త్రీలు కనిన వారిలో యోహాను కంటె గొప్పవాడు ఎవడును లేడు."** యోహాను జీవించు వరకు అతనిలో అంత ఎక్కువ అభిషేకము పొందిన వాడు ప్రవక్తలలో మరి యెవడును లేడు.

ఇది ఆశ్చర్యము కాదా? ప్రభువా నిన్ను ఎవరు ఎరుగగలరు? దేవుని స్థితి, ఆయన పనులు మనలను ఆశ్చర్యములో ముంచుతాయి. ఆయన వాక్యము మీరు ధ్యానించి మీ ధృఢ విశ్వాసమును కాపాడుకొనవలెను. మీ ఆలోచనలను జాగ్రత్తగా గమనించి సరిచూచుకొన వలెను. సందేహము లేదా అవిశ్వాసము మీ మనస్సులో ప్రవేశించినట్లయితే సంబంధిత ఆలోచన లన్నిటిని వెంటనే బంధించ వలెను. నీ జీవితములో వాటికి ఎంత మాత్రమును తావు ఇవ్వకూడదు. ఎందుకనగా మీలోఉన్న అమూల్యమైన దానిని అవి తప్పక దొంగిలించును. మీ ధృఢ విశ్వాసము సమాధానమును పోగొట్టకొనకుండా చూడవలెను. **"మేము వితర్కములను దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి"** (2 కొరింథీ 10:5)

ఆ చిన్న వాక్య భాగములో ఎంతో సత్యము నిండి యున్నది. **నమ్మండి** (పరిపూర్ణ విశ్వాసములో ఉండండి) **దేవునికి విధేయులై యుండండి. ఇక వేరే మార్గము లేదు.** ఇది ఎంతో సత్యము.

---